بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ      نَحۡمَدُہٗ وَنُصَلِّی عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ      وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఖుత్బా జుమా సారాంశము - ఫ్రంక్‌ఫోర్ట్ - జర్మని**

**దిః 20.06.2014** **నజారత్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరము హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

ప్రకటన కంటే ముందు తర్వాత కూడ అనేక సార్లు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు ఈ దైవవాణి అందెను. ---- అనగా ఎవరి హృదయములోనైతే మేము దైవవాణి అందింతుమో వారు నీకు సహాయపడుదురు. క్రీ.శ.1907లో దీనితో పాటు -- అనగా సుదూర ప్రాంతాల నుండి నీ వద్దకు వచ్చెదరను దైవవాణి కూడ అందెను. వివిధ రూపాలలో, స్థితులలో ఈ దైవవాణి ఇప్పటి వరకు పూర్తగుచు వచ్చుచున్నది. విభిన్న వ్యక్తులు వివిధ ప్రాంతాల నుండి వారి జీవితములో వారి వద్దకు వచ్చియుండిరి. వారి తర్వాత వారి ద్వారా ప్రారంభమైన ఖిలాఫత్ వ్యవస్థలో సహాయకులుగా మారిన వర్తమాన ఖలీఫాల వద్దకు వచ్చినారు, వచ్చుచున్నారు. వారు సేవకులుగా మారాలనే ఆసక్తి పుట్టించడమే కాక సహాయము, సేవ, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం లక్ష్యమును చేధించుటకు ఒక ఆసక్తి, చింత వారిలో కల్గించెను.

అటువంటి విశ్వసనీయుడు, సంస్థ సేవకుడైన అబ్దుల్ వహ్హాబ్ ఆదమ్ గారి గురించి నేనిప్పుడు వివరింతును. ఆ కాలములో ఒక ఆఫ్రీకా దేశము నుండి విద్యాభ్యాసం, ఖిలాఫత్‌కు దృఢమైన సహాయకులగులకు వచ్చియుండిరి. నేనిప్పుడు ఈ కార్యమును నా సర్వశక్తులతో పూర్తి చేయాలనే సంకల్పముతో వచ్చిరి. రబ్వా ఇంకా సిద్ధమగుచుండెను, ఆఫ్రీకాతో నెలల తర్వాత సంబంధమేర్పడే కాలములో వారొచ్చిరి. మన ఈ ప్రియమైన సోదరుడు, సత్పురుషుడు, ప్రాణత్యాగమునకు సిద్ధమైన సైనికుడు వర్తమాన ఖలీఫా ఆజ్ఞ ప్రకారము నడిచేవారు. వర్తమాన ఖలీఫా నుండి వచ్చే ప్రతి ఆదేశమును విశాల హృదయముతో స్వీకరించేవారు. వర్తమాన ఖలీఫా చిన్న చిన్న ఆదేశమే కాదు కోరికను కూడ పూర్తి చేయుటకు ఆత్రుతగా వుండేవారు. నేను ఎనిమిది సం॥ల కంటే ఎక్కువ కాలము వారితో కలిసి ఆఫ్రీకాలో పని చేసినాను. నేను చెప్పినట్లే ఖిలాఫత్‌తో వారి వ్యవహారముండెను. ఖిలాఫత్ తార్వత నాతో కూడ విధేయత, ఆజ్ఞ పాలన, విశ్వసనీయత ప్రమాణికములో వారు ఎలాంటి భేదమును ఏర్పడనివ్వలేదు.

కొన్ని రోజుల క్రితం వహ్హాబ్ ఆదమ్ గారు మృతి చెందిన విషయము మీకు తెలుసు. ---- ఈ సంస్థ సేవకుని సేవా కాలము అర శతాబ్దము కంటే ఎక్కువే గలదు. వారి సేవలు, వారి వ్యక్తిత్వము, వారి పాత్ర, వారి విశ్వసనీయత గురించి సంఘటనలను ఈ కొద్ది సమయములో ప్రస్తావించలేము. వారి జీవిత పలు కోణములు తెలిసే విధంగా కొన్ని విషయములను మీకు తెలిపెదను.

జామిఅ అహ్మదియ్య (కళాశాల) లో విద్యాభ్యాసం క్రీ.శ. 1952లో వారు పంపబడిరి. క్రీ.శ.1960లో వారు జామిఅ అహ్మదియ్య రబ్వా నుండి షాహిద్ పట్టా పొందిరి. తిరిగి ఘనా వెళ్ళిపోయిరి. అక్కడ వివిధ

ప్రాంతములలో రీజనల్ మీష్నరీగా నియమించబడిరి. క్రీ.శ.1969లో అక్కడి ప్రథమ రీజన్ Brong Ahafoలో వారు సేవ చేయు అనుగ్రహము పొందిరి. ఆ తర్వాత సాల్ట్ పోన్ ఘానాలో జామిఅతుల్ ముబష్షిరీన్‌నకు ప్రిన్సిపల్ అయిరి.

ఆ తర్వాత క్రీ.శ.1971లో ఇంగ్లాడ్‌లో ఉప ఇమామ్ మస్జిద్ ఫజల్ లండన్‌గా నియమితులైరి. ఈ బాధ్యతను క్రీ.శ.1974 వరకు నిర్వర్తించిరి. క్రీ.శ.1975లో అమీర్, మిష్నరి ఇంచార్జ్‌గా నియమించబడిరి. సుమారు 39 సం॥లు వియోగం వరకు ఇదే సేవ చేసిరి. వీరు రబ్వాలో వున్నప్పుడు ఘానా ప్రతినిధి ఒక సందర్భమున రబ్వాకు వచ్చెను. రబ్వా ఏ విధంగా బసచేయబడినదో, ఎట్లు బీడు భూమి యుండెనో, ఏ విధముగా ప్రజలు త్యాగాలు సమర్పించినారో పూర్తి వివరాలు ఎంతో చక్కగా చెప్పినందున ఆప్రతినిధి ఇట్లనెను. అల్లాహ్‌ను నమ్మని, అల్లాహ్ ఉనికి వాస్తవమును విశ్వసించని వ్యక్తి రబ్వా ఎట్లు బసచేయబడినదో తెలిపినచో అతడు అల్లాహ్ అస్తిత్వమును అంగీకరించును. ప్రచార ఏ అవకాశమును జారవిడిచే వారు కాదు.

వారికి లభించిన ఇతర పలు అనుగ్రహములు ఇట్లు గలవు. మొట్టమొదటి అఫ్రీకన్ కేంద్ర మిష్నరి ఇంచార్జ్ వహ్హాబ్ గారుండిరి. ప్రథమ ఘానియన్ అమీర్, మిష్నరీ ఇంచార్జ్ వీరే. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ ప్రతినిధిగా రబ్వాలో స్థానిక అమీర్‌గా నియమితులైన ప్రథమ అఫ్రీకన్ అహ్మదీ వీరే. యూరప్‌లో సేవ చేయు అనుగ్రహము పొందిన మొట్ట మొదటి అఫ్రీకన్ కేంద్ర మిష్నరీ ఇంచార్జ్ వీరే. (ధార్మిక విషయాలలో తీర్పు తెలిపే) ఇఫ్తా సమితిలో గౌరవ సభ్యులుగా నున్న మొట్టమొదటి అఫ్రీకన్ వీరే. కేంద్ర ప్రతినిధిగా వివిధ దేశాలు కెనడా, జర్మని, బేనిన్, మాలీ, ఆయురికోస్ట్, నైజేరియా, బోర్కీనాఫాసు, లైబేరియా, సీరాలియోన్, జమైకాలో పర్యటించే అవకాశము లభించినది. ఇస్లాం, రంగు, జాతిలో భేదము, ఇస్లాం – క్రైస్తవ మతము గురించి వ్యాసాలు వ్రాయు అనుగ్రహము లభించినది. సహాయార్థులకు సహాయము చేయు ఒక ఫౌండేషన్‌ను వారు తమ తల్లి పేరిట ప్రారంభించిరి. అహ్మదియ్య జమాఅత్ ఘానా వారి అధ్యక్షతన అల్లాహ్ దయానుసారము చాలా ప్రగతి పొందినది. కొన్ని ముందే వుండగా కొన్ని క్రొత్తగా ప్రారంభమైనవి. నూతనంగా ఏర్పాటు చేయబడినవి కూడ మరింత నాణ్యతను పొందినవి. 400లకు పైగా పాఠశాలలు, టీచర్ ట్రైనింగ్ కాలెజ్, జామిఅతుల్ ముబషిషరీన్, జామిఅ అహ్మదియ్య ఇంటర్నేషనల్ ప్రస్తావించదగినవి. ఇంకా ఘానాలో 7 పెద్ద ఆసుపత్రులు, రెండు హెూమియోపతి క్లీనిక్‌లు సేవలందించుచున్నవి. ఇవే గాక ఇతర సహాయక కార్యక్రమాలు జరుగుచున్నవి. ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలో అహ్మదియ్య జమాఅత్‌నకు అసాధారణ స్థానము లభించినది. వారు చాలా కృషితో ఘానాలోని రెండు ప్రఖ్యాత ప్రధాన రహదారులలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చిత్రములను ఏర్పాటు చేసిరి. ప్రతి వచ్చుపోవు వాడు చూడును. నిరీక్షించబడుచున్న మసీహ్ వచ్చిరి. వారే వీరని క్రింద వ్రాయబడెను. ఈ విధముగా వారక్కడ బహిరంగముగా ప్రచారము కూడ చేయుచున్నారు.

వారికి లభించిన ప్రాపంచిక సత్కారములు ఇట్లు గలవు. కోరియాలో Inter Religious, ఇంటర్నేషనల్ ఫిడరేషన్ ఫర్ వరల్డ్ పీస్ అమెరికా తరపున నిస్వార్థ, ఉత్తమ సేవలందించినందుకు Ambassador for peace గా సత్కరించబడిరి. ఇదే విధముగా ఘానా ప్రభత్వము తరపున ఘానా అమీర్ గారిని విద్యాశాఖ, ఆరోగ్యము, వ్యవసాయము, దేశ శాంతి స్థాపనకై చేసిన సేవలను గుర్తించి ప్రతిష్టాత్మకమైన దేశ పురస్కారము Companion of the Order of the Volta సత్కారించబడిరి.

మరల 10 నవంబర్ 2007 తేదీన వారి ప్రతిభను గుర్తించుచు దేశ అత్యుత్తమ విశ్వవిద్యాలయము యూనివర్సిటి ఆఫ్ కేఫ్‌కో సిట్నే గౌరవ పి. హెచ్.డి డాక్టరేట్ పట్టా అందించి వారిని గౌరవించెను. సదుద్దేశముతో తనను సమర్పించినందుకు మత సేవతో పాటు ప్రాపంచిక సత్కారములతో కూడ సన్మానించబడిరి. తనను సమర్పించకపోయినచో వేరే ఏదో ఒక పని చేయుదురు. అప్పుడు వహ్హాబ్ గారెవరో ఎవరికి తెలియకపోవును.

అంతర్జాతీయ స్థాయిలో వారి బాధ్యతలు ఇట్లు యుండెను. సెంటర్ ఫర్ డెమోక్రాటిక్ ఘానా Centre for Democratic Development (CDD), Ghana లో సభ్యులుగా నుండిరి. Ghana integrity initiative నకు వైస్ చైర్మన్‌గా యుండిరి. National Peace Council లో సభ్యులుగా నుండిరి. అక్కడి రాజకీయ ప్రభుత్వములు శాంతియుతంగా పరిపాలన చేయుటలో వారు చాలా కీలక పాత్ర పోషించిరి. కో ఫౌండర్ (Co-Founder) ఎడీష్నల్ ప్రెజిడెంట్ ఫర్ కౌంసిల్ ఆఫ్ రిలీజియన్స్ గా కూడ యుండిరి. నేషనల్ reconciliation నకు సభ్యులుగా యండిరి.

ఉపరాష్ట్రపతి ఏసీ బేకూ ఆర్థర్, మాజీ రాష్ట్రపతి ఘానా జాన్ ఎజీకమ్ కోఫూర్ వంటి వారు సంతాపం ప్రకటించిరి. పూర్తిగా ప్రభుత్వ లాంచనాలతో వారి పార్థివ దేహాన్ని తీసుకపోవుటకు పోలీస్, ఆర్మీ, పారా మిలిటరీ ఫోర్స్ వాహనాలతో సన్మానించడం జరిగినది. అక్కడ స్టేట్ హౌస్‌లో ఒక కార్యక్రమము జరిగినది. అందులో వివిధ మంత్రులు, ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి వారిని కొనియాడిరి. సగౌరముతో పూర్తిగా ప్రోటోకాల్ ఇవ్వబడినది. అక్కడి వివిధ మత నాయకులు క్రైస్తవులు కూడ వారిని ప్రశంసించుచు చాలా మాట్లాడిరి. అందులో జామిఅ ఘానా ప్రిన్సిపల్ మన ఫరీద్ గారు ఇస్లాం దృష్టిలో జీవన్మరణ తత్వమును పవిత్ర ఖురాన్, ఆహాదీస్, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వచనముల ఆధారముగా తెలిపిరి.

అల్లాహ్ దయ వలన పూర్తి గౌరవ మర్యాదలతో అక్కడి నుండి తీసుకెళ్లి వసియ్యత్ చేసిన వారి సమాధి ప్రాంతములో వారి అంత్యక్రియలు జరిగినవి. మీడియా కూడ చాలా వరకు ప్రసారాలు చేసెను. భార్య మర్యమ్ వహ్హాబ్, నలుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలను వారు తమ వెనుక విడిచి పోయిరి. వారిని అల్లాహ్ అనుక్షణం సంరక్షించుగాక. వారి వలెనే ఖిలాఫత్, జమాఅత్‌తో కలిసి యుండుటకు వారిని అనుగ్రహించుగాక. అల్లాహ్ వారికి సహనము, స్థైర్యము నొసంగుగాక, వహ్మాబ్ గారికి ఉన్నత స్థానములు నొసంగుగాక. నమాజ్ తర్వాత వారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చేయింతును. ఇన్షాఅల్లాహ్.

✡✡✡✡✡

*Summary by : Nazarat Nashr-o-Ishat Qadian,*
*Telugu Translation by : Hafiz Syed Rasool Niyaz,*
*Telugu Desk Ahmadiyya Mohalla, P.O.:Qadian, Dist:Gurdaspur, Pin:143 516, Punjab*